# చెప్పుకోండి చూద్దాం!

- కూర్పు: శ్రీనివాసరావు అయినాపురపు.

1. ఎర్ర సముద్రం ఎక్కడ ఉన్నది?
2. **'మ్యాన్ అండ్ సూపర్‌మ్యాన్'** ను ఎవరు వ్రాసారు?
3. ఒక పక్షి పేరు మరియు ఒక పండు పేరు ఒకటే. అది ఏమిటి?
4. మన శరీరములో **'సెరిబెల్లం'** యొక్క ప్రయోజనమేమిటి?
5. ' **న్యూజిలాండ్**' దేశ రాజధాని ఏది?
6. ప్రపంచములో ఎగురలేని అతి పెద్ద పక్షి ఏది?
7. ఒక **'గ్యాలన్'** ఎన్ని పింట్‌లకు సమానము?
8. భూగోళముపై ఇంతవరకు కనుగొన్న మిక్కిలి కఠినమైన ఖనిజము ఏది?
9. **'హెలెన్ కెల్లర్'** ఏ రంగంలో ప్రముఖులు?
10. ' **హైడ్రోకార్బన్**' అనే పదము ఏ శాస్త్రానికి సంబంధించినది?

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **మార్చి 15**. మీ సమాధానములు క్రింది చిరునామాకు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఎలక్ట్రానిక్ మైలు (e-mail) ద్వారా గాని పంపవచ్చు.

**Mailing Address:**
**Editor, Sanghamitra, 12176 Vivacite Walk, Apt. B, Saint Louis, MO 63146.**
**e-mail : susri@sanghamitra.org or ainapura@yahoo.com**

## సృజనాత్మకత

గణితము నేర్పించడం ప్రవృత్తికావడం మూలంగా చాలామంది విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వారి పిల్లలు సరిగా చదవడం లేదని ఫిర్యాదులు అందుతునే ఉంటాయి. వారు ఎక్కువ టి.వి చూడడం, కంప్యూటర్‌పై ఆటలు ఆడడంతోనే పొద్దుపుచ్చుతున్నారని, వారు చదువుపై దృష్టి నిలిపేందుకు ఏమి చేయాలని అడుగుతుంటారు.

**ఇది చాలా కఠినమైన ప్రశ్న. ఇలా ఫిర్యాదు చేయబడిన పిల్లలు చాలామంది కంప్యూటర్‌లో ఆటలు ఆడినా, ఇంటర్నెట్‌లో తలమునకలౌతున్నా, టి.వి.కి అతుక్కుపోతున్నా, చదువులో మాత్రమూ A+ సాధిస్తూనే ఉన్నారు. వారిలో కొంతమంది మంచి టెన్నిస్ ఆటగాళ్ళు, కొంతమంది చదరంగపు ఆటగాళ్ళు, కొంతమంది పాటలు పాడడంలో ఆరితేరినవారు. చదువుతోపాటుగా మిగతా కళలను కూడా మనము ప్రోత్సహించాలి. అందుకు నేను వారికిచ్చే సలహా ఎప్పుడూ "వారికి చదువులో A+ వస్తున్నంతవరకు, వారికి ఇష్టమైన కళలో సాధనచెయ్యనివ్వండి. వారిని ప్రోత్సహించండి. ఈ విధముగా వారిలోని సృజనాత్మకతను పెంచుకోడానికి మనము సహకరించవచ్చు." అని.**